# వి.ఆర్.ఎస్. కు వ్యతిరేకముగా 12.4.2019 న ప్రదర్శనలు నిర్వహించండి

April 2 న Prime minister కార్యాలయపు Principal Secretary గారి అధ్యక్షతన బిఎస్ఎన్ఎల్/ఎంటిఎన్ఎల్ ల పునరుద్ధరణ/పునర్నిర్మాణం పై జరిగిన సమావేశం following నిర్ణయాలు చేసిందని అనధికారికముగా సర్క్యులేట్ అవుతున్న ఈ సమావేశపు మినిట్సు ద్వారా తెలుస్తున్నది:

1. బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ లు విఆర్ఎస్ విషయం లో ముందుకు వెళ్లవచ్చు. ఉద్యోగులకు ఆకర్షణీయముగా వుండేలా దీనిని రూపొందించాలి. విఆర్ఎస్ కు అయ్యే ఖర్చుని భరించేందుకు అవసరమయిన సొమ్ముని బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ లు బాండ్స్ ద్వారా సేకరించాలి. ఈ బాండ్స్ కు ప్రభుత్వము గ్యారంటీ ఇస్తుంది. ఇందు కోసం బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ లు చెల్లించాల్సిన గ్యారంటీ ఫీజును కూడా ప్రభుత్వము రద్దు చేస్తుంది.
2. పాలనాపరమైన పద్ధతిలో (వేలం లేకుండా అని దీని అర్థం) బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ లకు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి. గత వేలం లో ఎంత ధర పలికిందో అదే ధరకి బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ లకు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి. బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ లు ఇందుకోసం చెల్లించాల్సిన సొమ్మును చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వము ఈ సంస్థలలో పెట్టిన పెట్టుబడిగా (ఈక్విటీ గా) చూపించబడుతుంది.
3. బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్ ల ఆస్తులను (ఖాళీ స్థలాలు, భవనాలు) దశల వారీగా ద్రవ్యీకరించాలి (ద్రవ్య రూపం లోకి మార్చాలి). DIPAM (డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్స్ & పబ్లిక్ ఎసెట్స్ మేనేజ్మెంట్) మరియు డిఓటి ఇందుకు చురుకుగా పని చేయాలి. ద్రవ్యీకరణ ప్రణాళికను NITI Aayog (నీతి ఆయోగ్) ఫైనలైజ్ చేయాలి. (ఆస్తుల ద్రవ్యీకరణ అంటే ఆ ఆస్తులను అమ్మి వేయటం లేదా లీజుకివ్వటం)
4. ఆస్తుల ద్రవ్యీకరణ వలన వచ్చే నిధులను విఆర్ఎస్ కోసం బాండ్స్ ద్వారా చేసే అప్పులను చెల్లించేందుకు మరియు అంతకి ముందున్న అప్పులను తీర్చేందుకు వినియోగించాలి.
5. పైన తెలియజేసిన వాటన్నింటిపై డిఓటి ఒక సమగ్రమయిన కేబినెట్ నోట్ ను వారం రోజులలోగా తయారు చేసి ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపించాలి.

అయితే ఇవన్నీ అంతా త్వరగా అయ్యేవి కావు. ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం వచ్చే వరకు అదే విధముగా కొత్త మేనేజిమెంటు వచ్చే వరకు ( ఇప్పుడున్న బిఎస్ఎన్ఎల్ సి ఎం డి శ్రీ అనుపమ్ శ్రీవాస్తవ గారు జూన్ 2019 లో రిటైర్ అవుతున్నారు. వారి స్థానం లో ప్రస్తుత ఎంటిఎన్ఎల్ సిఎండి శ్రీ పి.కె.పుర్వార్ గారు సిఎండి అవుతారు) ఆగాల్సి వుంటుంది. 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు విషయం పై టిఆర్ఏఐ తన అభిప్రాయాన్ని చెప్పాలని డిఓటి కోరింది. ఇందుకు కూడా కొంత సమయం పడుతుంది. కేబినెట్ నోట్ తయారు చేసి త్వరగా పంపించాలని అన్నప్పటికి దానిపై ఇతర డిపార్ట్మెంట్స్ అభిప్రాయం కూడా తెలుసుకోవాల్సి వుంటుంది.

## ***<u>వి ఆర్ ఎస్ వివరాలు ఏమిటి?</u>***

డి పి ఈ (డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైసెస్) 20.7.2018న విఆర్ఎస్ పై కన్సాలిడేటెడ్ గైడ్ లైన్స్ ను ప్రకటించింది. దీని ప్రకారం:

**ఆర్థిక పటిష్ఠత వుండి తమ సొంత నిధులతో విఆర్ఎస్ ను అమలు చేయగలిగే సంస్థలు** అమలు లో వున్న విఆర్ఎస్ పథకాలను మెరుగు పరచి ఇయ్య వచ్చును. అయిన సర్వీసుకి సంవత్సరానికి 60 రోజుల జీతం ( జీతం అంటే పే ప్లస్ డి ఏ ) గాని, మిగిలిన సర్వీసుకి ఎంత జీతం వస్తుందో అంత జీతం గాని, ఈ రెండింటి లో ఏది తక్కువ అయితే అంత పరిహారం ఇవ్వాలి.

**లాభం అతి తక్కువగా వున్న, లేదా, నష్టాలలో వున్న, లేదా, ఖాయిలా పడిన ప్రభుత్వ రంగ సంస్థలలో:** గుజరాత్ నమూనా విఆర్ఎస్ ను గాని లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్ (డి హెచ్ ఐ) నమూనా వి ఆర్ ఎస్ ను గాని అమలు చేయ వచ్చు.

***<u>గుజరాత్ నమూనా వి ఆర్ ఎస్:</u>*** చేసిన సర్వీసుకి సంవత్సరానికి 35 రోజుల జీతం మరియు మిగిలిన సర్వీసుకి సంవత్సరానికి 25 రోజుల జీతం ప్రకారం లెక్కించి పరిహారం(ఎక్స్ గ్రేషియా) ఇవ్వాలి. రు. 25000 గాని లేదా 250 రోజుల జీతం కానీ – వీటిలో ఏది ఎక్కువయితే దానిని కనీస పరిహారం గా ఇవ్వాలి. గరిష్ఠ పరిహారం మిగిలిన సర్వీసు కు విఆర్ఎస్ తీసుకునే నాటి లెక్క ప్రకారం ఎంత జీతం వస్తుందో అంతకు మించి వుండ కూడదు.

***<u>డి హెచ్ ఐ నమూనా</u> <u>వి ఎస్ ఎస్ ( వాలంటరీ సపరేషన్ స్కీమ్)</u>:*** **అయిన** సర్వీసుకు సంవత్సరానికి 45 రోజుల జీతం చొప్పున లేదా మిగిలిన సర్వీసు ఎన్ని నెలలు వుంటే అన్ని నెలల జీతం (పే ప్లస్ డి ఏ ) చొప్పున ఏది తక్కువైతే అది ఎక్స్ గ్ర్రెషియా గా ఇవ్వ బడుతుంది. 30 సంవత్సరాలకు తక్కువ గాకుండా సర్వీసు చేసిన వారికి గరిష్ఠముగా 60 నెలల జీతం లేదా మిగిలిన సర్వీసు ఎన్ని నెలలు వుంటే అన్ని నెలల జీతం, ఏది తక్కువైతే అది ఎక్స్ గ్రేషియా గా ఇస్తారు.

ఈ స్కీముల ప్రకారం ఇచ్చే పరిహారం (ఎక్స్ గ్రేషియా ) విఆర్ఎస్ తేదీనాటికి వచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ (పెన్షన్, పెన్షన్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్ క్యాష్మెంట్) లకు అదనం.

డిఓటి తయారుజేసే విఆర్ఎస్ పైన చెప్పిన సూత్రాలను దృష్టిలో వుంచుకుని చేయాలి. వివరాలు ఇంకా తెలియదు.

## ***<u>విఆర్ఎస్ కు అయ్యే ఖర్చును బి ఎస్ ఎన్ ఎల్ ఎలా భరిస్తుంది?</u>***

విఆర్ఎస్ అమలుకు బిఎస్ఎన్ఎల్ కు అయ్యే ఖర్చు (లీవ్ ఎంక్యాష్మెంట్ మరియు ఎక్స్ గ్రేషియా) రు. 6535 కోట్లు. ఇందుకవసరమైన సొమ్ము కోసం బిఎస్ఎన్ఎల్ బాండ్స్ ను అమ్మాలి. బాండ్స్ కొన్న వారికి అసలు, వడ్డీ చెల్లించేందుకు బిఎస్ఎన్ఎల్ ఆస్తులు అమ్మటం లేదా లీజుకివ్వటం చేయాలి. కాబట్టి ఖాళీ స్థలాల ద్రవ్యీకరణ వలన వచ్చే సొమ్మును సంస్థ అభివృద్ధి కోసం కాకుండా విఆర్ఎస్ కు ఖర్చు పెట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది.

## వి ఆర్ ఎస్ ను ఎందుకు వ్యతిరేకించాలి?

1. ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా వుంటే సంస్థని కొనటానికి ఆసక్తి చూపించరు. సంస్థని అమ్మటానికి ఆకర్షణీయముగా చూపించే కార్యక్రమం లో ఒక భాగం వి ఆర్ ఎస్. కాబట్టి విఆర్ఎస్ ను ప్రయివేటీకరణ విధానాలలో ఒక భాగముగా మనము గుర్తించాలి. విఆర్ఎస్ కి ఒప్పుకోటం అంటే ప్రయివేటీకరణకి ఒప్పుకోటమే.

2. ఇప్పటికన్నా 1,50,000 మంది ఉద్యోగులు ఎక్కువగా వున్న 2004-05 లో బిఎస్ఎన్ఎల్ కు రు.10000 కోట్లు లాభం వచ్చింది. కాబట్టి ఉద్యోగుల వలన నష్టాలు రాలేదు. ఎంటిఎన్ఎల్ లో ఇప్పటికే రెండు సార్లు విఆర్ఎస్ అమలు చేశారు. కానీ నష్టాలు పెరుగుతున్నాయి. నష్టాలకి కారణం ప్రభుత్వ విధానాలేనని మన అందరికీ తెలుసు. కానీ రిలయన్స్ జియో అనుసరించిన "బిలో కాస్ట్ టారిఫ్ విధానం" (తయారి ధర కన్నా తక్కువ రేటుకి సర్వీసులందించే విధానం") వలన బిఎస్ఎన్ఎల్ కు తగ్గుతున్న నష్టాలు మళ్ళీ పెరగటం, ఆర్థిక సంక్షోభం రావటం జరిగింది. ఇంతే గాక రిలయన్స్ జియో టారిఫ్ విధానం వలన వోడాఫోన్ ఐడియా కి నష్టాలు వచ్చాయి. ఎయిర్టెల్ లాభాలు తగ్గాయి. వీటి అప్పుల భారం పెరిగింది. కాబట్టి ప్రభుత్వ మద్దతుతో రిలయన్స్ జియో అనుసరించిన ఈ అక్రమ విధానం బి ఎస్ ఎన్ ఎల్ ఆర్థిక సంక్షోభానికి కారణం అనేది చాలా స్పష్టం గా తెలుస్తున్నది. ఇంతేగాక ఇతర టెలికాం కంపెనీలకు 4 జి స్పెక్ట్రమ్ వునందున బి ఎస్ ఎన్ ఎల్ కు కూడా 4జి వుంటేనే పోటీలో నిలబడగలదు. కానీ ప్రభుత్వము బి ఎస్ ఎన్ ఎల్ కు 4 జి ఇస్తామని అంటూనే అసాధారణ జాప్యం చేస్తున్నది. కాబట్టి నష్టాలకు కారణం ప్రభుత్వ విధానాలే. అయినప్పటికి నష్టాలకు కారణం తాము అనుసరిస్తున్న తప్పుడు విధానాలు కాదని, ఉద్యోగులు ఎక్కువగా వుండటమే నని ప్రభుత్వము బుకాయిస్తున్నది. ఈ సాకుతో వి ఆర్ ఎస్ ను అమలు చేయ తలపెట్టింది. కాబట్టి విఆర్ఎస్ ను యూనియన్ ఒప్పుకోటం అంటే నష్టాలకి కారణం ఉద్యోగులు ఎక్కువగా వుండటమే నని బిఎస్ఎన్ఎల్ మరియు ప్రభుత్వము చెపుతున్న వాదనను అంగీకరించినట్లే. యూనియన్లు ఈ విధముగా అంగీకరించటం చాలా ప్రమాద కరం. విఆర్ఎస్ ను ప్రతిఘటించకుండా ఆమోదిస్తే ఉద్యోగులపై మరిన్ని దాడులు జరుగుతాయి.
3. బిఎస్ఎన్ఎల్ లో రిటైర్మెంట్స్ చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. 1.9.2018 నాటికి 1,74,312 మంది ఉద్యోగులుండగా రిటైర్మెంట్స్ వలన 2022-23 నాటికి ఇందులో 65467 మంది రిటైరై 1,08,845 మంది మిగులుతారు. ఈ పరిస్థితిలో విఆర్ఎస్ ఇస్తే ఉద్యోగుల సంఖ్య మరింత తగ్గి సిబ్బంది కొరత ఏర్పడుతుంది.
4. బిఎస్ఎన్ఎల్ ఆస్తుల ద్రవ్యీకరణ వలన వచ్చే సొమ్మును సంస్థ అభివృద్ధి కోసం కాకుండా వి ఆర్ ఎస్ కి వాడటం వలన బిఎస్ఎన్ఎల్ మరింత దెబ్బ తింటుంది.
5. విఆర్ఎస్ అంటే స్వచ్ఛందముగా చేసే పదవి విరమణ అని ఎవరిని బలవంతం చేయటం జరగదని అంటున్నారు. ఇది మోసపూరిత వాగ్దానం. ఇప్పటికే ఫిబ్రవరి జీతం మార్చి 15 న ఇచ్చి భయోత్పాతాన్ని సృష్టించి ఉద్యోగుల ఆలోచనను వి ఆర్ ఎస్ వైపు మళ్లించే విధముగా ప్రభుత్వము వ్యవహరించింది

బి ఎస్ ఎన్ ఎల్ పునరుద్ధరణకి సిఫార్సు చేసేందుకు ప్రభుత్వము నియమించిన ఐఐఎం అహ్మదాబాద్ సమర్పించిన రిపోర్టు లో రిటైర్మెంటు వయసు 58 కి తగ్గించటం, వి ఆర్ ఎస్ అమలు చేయటం, 4 జి ని కొన్ని షరతులతో ఇవ్వటం, సబ్సిడీయరి టవర్ కంపెనీకి టవర్లను

బదిలీ చేయటం, ఈ టవర్ కంపెనీకి ఆప్టిక్ కేబుల్ ను బదిలీ చేసి దాని అధీనం లో ఆప్టిక్ కేబుల్ విభాగాన్ని ఏర్పాటు చేయటం, ప్రభుత్వము అప్పగించిన పనులు అమలు చేసేందుకు (ఉదాహరణకి నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలలో టవర్సు ఏర్పాటు, మిలిటరీ వాడుతున్న స్పెక్ట్రమ్ ను రిలీజ్ చేసి కమర్షియల్ గా వాడటం కోసం మిలిటరీ కి ఆప్టిక్ ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయటం మొదలగునవి) ఈ టవర్ కంపెనీ అధీనం లో ఒక ప్రాజక్టు విభాగాన్ని ఏర్పాటు చేయటం, ఈ ఆప్టిక్ కేబుల్ విభాగాన్ని, ప్రాజక్టు విభాగాన్ని ఆ తరువాత సబ్సిడీయరి కంపెనీలుగా మార్చటం , ఆ తరువాత ప్రయివేటు పరం చేయటం వున్నాయి. కాబట్టి వి ఆర్ ఎస్ ను మనము విడిగా జరుగుతున్న ఘటనగా చూడ కూడదు. బి ఎస్ ఎన్ ఎల్ ను ముక్కలు చేసి ప్రయివేటీకరణ దిశలో నడిపించే కుట్రలో ఒక భాగముగా మనము దీనిని అర్థం చేసుకోవాలి. నష్టాలకు బాధ్యత తనది కాదని, అధిక సంఖ్యలో ఉద్యోగులుండటమే ఇందుకు కారణమని నమ్మించేందుకు ప్రభుత్వము చేసే కుట్రగా వి ఆర్ ఎస్ ను మనము అర్థం చేసుకోవాలి. ఖాళీ స్థలాలు అమ్మినందున లేదా లీజుకిచ్చినందున వచ్చే ఆదాయాన్ని బివిస్ఎన్ఎల్ అభివృద్ధి కోసం కాకుండా వి ఆర్ ఎస్ ఇచ్చి ఉద్యోగులను ఇంటికి పంపించటానికి వినియోగించటం దుర్మార్గం. వేతన సవరణకు అవసరమయిన నిధులు లేకుండా చేయటానికి ఇది దారి తీస్తుంది. ఇందుకు మనము అంగీకరించ కూడదు. బి ఎస్ ఎన్ ఎల్ ను పునరుద్ధరించేందుకు ప్రభుత్వము 4 జి స్పెక్ట్రమ్ ను వెంటనే కేటాయించాలి. నెట్ వర్క్ విస్తరణ, అభివృద్ధికి అవసరమయిన పెట్టుబడిని సమకూర్చుకునేందుకు ప్రభుత్వము బివిస్ఎన్ఎల్ కు సహకరించాలి. పెన్షన్ కంట్రిబ్యూషన్ ను పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై లెక్కించేందుకు ప్రభుత్వము అంగీకరించి పెన్షన్ కంట్రిబ్యూషన్ ఖర్చు తగ్గించాలి.

పైన తెలియజేసిన విషయాలన్నింటిని దృష్టిలో వుంచుకుని విఆర్ఎస్ ను వ్యతిరేకించాలని, వి ఆర్ ఎస్ కి వ్యతిరేకముగా 12.4.2019 న ప్రదర్శనలు నిర్వహించాలని బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ ఎఫ్ టి ఈ, ఏఐ బివిస్ఎన్ఎల్ ఈవి, బివిస్ఎన్ఎల్ ఏటిపిం, బివిస్ఎన్ఎల్ ఎం ఎస్, టిఈపియు లు పిలుపునిచ్చాయి. ఈ పిలుపుననుసరించి 12.4.2019 న వి ఆర్ ఎస్ కు వ్యతిరేకముగా నిరసన ప్రదర్శనలు అన్నీ జిల్లాలలో జయప్రదముగా నిర్వహించండి.

**బి ఎస్ ఎన్ ఎల్ ఈ యు –ఎన్ ఎఫ్ టి ఈ – ఏ ఐ బి ఎస్ ఎన్ ఎల్ ఈ ఏ –బి ఎస్ ఎన్ ఎల్ ఏ టి ఏం- బి ఎస్ ఎన్ ఎల్ ఏం ఎస్- టి ఈ పి యు – బి ఎస్ ఎన్ ఎల్ ఓ ఏ**